క్లుప్తంగా

ఆదర్శంగా ఉండాలి

గుండాల: మండలంలోని అన్ని గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు జిల్లాలోని అన్ని పంచాయతీలకు ఆదర్శం కావాలని ఆళ్లపల్లి జెడ్పీటీసీ కొమరం హనుమంతు, ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాయలంలో దీన దయాళ్ ఉపాధ్యాయ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ అవార్డులో భాగంగా 9 విభాగాల్లో 12 గ్రామ పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులకు 1,2,3, స్థాయిల్లో ప్రభుత్వం ఎంపిక చేసింది. అవార్డు పత్రాలను సర్పంచ్‌లకు, కార్యదర్శులకు అందజేశారు. ఎంపీడీఓ మంగమ్మ, తహసీల్దార్ సాదియా సుల్తానా, వైఎస్ ఎంపీపీ ఎల్లయ్య, కోఆప్షన్ సభ్యులు రహీం పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన


పూజా కార్యక్రమంలో జెడ్పీటీసీ సులక్షణ, సర్పంచ్ కృష్ణవేణి దంపతులు

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో ఎస్సీ కాలనీలో నాభిశిల బొడ్రాయి ముత్యాలమ్మతల్లి పోతురాజుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పూజారుల వేద మంత్రాల మధ్య వందల మంది భక్తుల సమక్షంలో భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జరుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, సర్పంచ్ కోడి కృష్ణవేణి దంపతులు రూ.10,116, జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ–గోపాలకృష్ణారెడ్డి దంపతులు రూ.3,116 విరాళంగా అందజేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు బట్టా విజయ గాంధీ, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, తూము వీరరాఘవులు, మచ్చా నరసింహారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఉద్యోగులకు రాత పరీక్ష

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియాలోని సింగరేణి కాలరీస్ కంపెనీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తూ ప్యూన్ ఉద్యోగం కోసం ఆసక్తి గల అంతర్గత ఉద్యోగులకు గురవారం మణుగూరు ఏరియా ఎంవీటీసీ కార్యాలయంలో రాత పరీక్ష నిర్వహించారు. ఈపరీక్ష పేపర్‌ను ఏరియా ఎస్ఓటూ జీఎం డి.లలిత్ కుమార్, డీజీఎం పర్సనల్ ఎస్.రమేష్‌లు ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంవీటీసీ మేనేజర్ లక్ష్మన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

పినపాక: తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ వారి ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థినులకు ఎంపీపీ గుమ్మడి గాంధీ గురువారం న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండి, జ్ఞాపకశక్తి పెంపొందించడానికి కిట్లు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో అశ్వాపురం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి గుమ్మడి అరుణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, రైతు మండల కన్వీనర్ దొడ్డ శ్రీనివాసరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

దుమ్ముగూడెం: మండలంలోని చినబండిరేవు గ్రామానికి చెందిన సుంకర స్వాతి ఆర్థిక ఇబ్బందులలో ఉండటంతో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందజేసిన రూ.5వేల ఆర్థికసాయాన్ని జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ గురువారం అందించారు. నల్లబెల్లి గ్రామానికి చెందిన కటారి పెద్దిరాజు రూ.10వేలువైన కుట్టుమిషన్ అందజేశారు.

వైద్యశిబిరం

దుమ్ముగూడెం: మండలంలోని వలస ఆదివాసీ గొత్తికోయ గ్రామం గద్దమడుగులో సీఆర్పీఎఫ్ 141 బెటాలియన్, పోలీస్ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో సీఆర్పీఎఫ్ సీనియర్ మెడికల్ అఫీసర్ కల్పన ఆధ్వర్యంలో గ్రామంలోని 100మందికి వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ దోమల రమేష్ మాట్లాడుతూ.. గ్రామంలో సమస్యలు ఉంటే పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలోని యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంచడం కోసం వాలీబాల్ కిట్, క్యారంబోర్డులు, చెస్ బోర్డులను అందజేశారు. కార్యక్రమంలో 141 ఏ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రేవతి, సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ చౌరస్య, సీఆర్పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

చర్ల: టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ వ్యవహారంతో సంబంధం ఉన్న నిందితులందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం చర్లలో ధర్నా నిర్వహించారు. చర్లలోని సీపీఎం కార్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు.. అంబేడ్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కారం నరేష్, నాయకులు మచ్చా రామారావు, సమ్మక్క, బందెల చంటి, బొళ్ల వినోద్, పడిగల నాగేంద్ర, నల్లగట్ల నర్సింహామూర్తి, వందే మూర్తి, వరదల వరలక్ష్మి, ఊడుగుల షారోను, శ్రీకళ పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

- లబ్ధిదారులకు అవగాహన తప్పనిసరి
- అంగన్‌వాడీలు ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- పోషణ్ పక్వాడాలో ఐసీడీఎస్ అధికారులు


ములకలపల్లి: జగన్నాథపురంలో మానవహారం నిర్మించిన ఐసీడీఎస్ సిబ్బంది..

అన్నపురెడ్డిపల్లి: పోషకాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గంగాజలం, అరుణ అన్నారు. మండల పరిధిలోని పెంట్లం, గుంపెన గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు, గర్భిణులకు సీమంతాలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు, చిన్నారులకు, బాలింతలకు క్రమం తప్పకుండా పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సవలం రాణి, మీడియం సురేష్, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మణుగూరురూరల్: తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఐసీడీఎస్ సీడీపీఓ జయలక్ష్మి కోరారు. గురువారం సమితిసింగారం సెక్టార్ పరిధిలో గల వడ్డెరబజార్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీడీపీఓ జయలక్ష్మి పోషకాహార లోపం, దాని వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సరోజ, వైద్యసిబ్బంది రాంప్రసాద్, నాగజ్యోతి, జ్యోతి, సరస్వతి, కుమారి, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలపరిధిలోని జగన్నాథపురం ఉన్నత పాఠశాలలో గురువారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి పాల్గొని మాట్లాడారు. పోషకాహార అవశ్యకత, మిల్లెట్‌ఫుడ్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులచే మానవహారం నిర్మించారు. ప్రతిజ్ఞ చేశారు.

దమ్మపేట: దమ్మపేటలోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో సీడీపీఓ జ్యోతి పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాల ప్రాధాన్యతను తెలిపారు. పోషకాహారలోపం, రక్తహీనత తదితర అంశాలపై వివరించారు. విద్యార్థులచే మానవహారం నిర్మించి, పోషణపక్షం ప్రతిజ్ఞ చేశారు.

దుమ్ముగూడెం: అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని బరువుతక్కువ పిల్లలపై శ్రద్ధ చూపాలని జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మిలు సూచించారు. గురువారం మండలంలోని పెద్ద నల్లబెల్లి గ్రామంలో పోషణ్ పక్షం సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు మాట్లాడుతూ.. పోషణ పక్షం సందర్భంగా చిరుధాన్యాలను ప్రాచీన కాలంలో తిన్నవారందరూ ఆరోగ్యంగా ఉండేవారనిజజ టీచర్లందరూ మీగ్రామాల్లో అందరికీ మిల్లెట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణులు, బాలింతలను ఆరోగ్య పరీక్షలు చేయించుకుని మంచి ఆహారం తీసుకోనేలా టీచర్లందరూ పనిచేయాలని కోరారు. సమావేశంలో దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సలోమి, సూపర్వైజర్లు ధనలక్ష్మి, సహానసుల్తానా అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి


భద్రాచలంలో నినాదాలు చేస్తున్న జర్నలిస్టులు

భద్రాచలంఅర్బన్: జర్నలిస్టులపై దాడులను అరికట్టాలంటూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సేవ్ జర్నలిజం డే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి భగతసింగ్ విగ్రహం వరకు ర్యాలీ జరిపారు. అమరవీరుడు భగత సింగ్ స్ఫూర్తితో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పాత్రికేయులపై దాడులు అడ్డుకోవాలని నినాదాలు చేశారు. భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకుడు బీవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులపై ఆంక్షలు, నిర్బంధం విధించొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడూరు సత్యనారాయణ, తోకల నాగేశ్వరరావు, పోకల శ్రీనివాస్, జక్కిరెడ్డి శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, శ్రీపాద శ్రీధర్, జ్ఞానేందర్, పిల్లి రాజు, సత్యానంద్, చారుగుళ్ల రమేష్, లక్ష్మీనర్సింహారావు, యర్రంశెట్టి కృష్ణ, దిలీప్ కుమార్, బాబు, వెంకట్, అన్వేష్ రెడ్డి, జయరామ్, లక్ష్మీకాంత్, సతీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మణుగూరులోని అంబేడ్కర్ సెంటర్‌లో టీయుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యూనియన్ నాయకులు గురువారం సేవ్ జర్నలిస్ట్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. భగత్ సింగ్, అతని అనుచరులు సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతి సందర్భంగా నాయకులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను మేధావివర్గమంతా ఖండించాలన్నారు. జర్నలిస్టులకు రక్షణ, సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పూజారి చందు, పిండిగ వెంకట్, నాగేశ్వరరావు, విజయ్, సత్యం, సతీష్, ఉపేందర్, రవికిరణ్, రవి, చారి, ప్రసాద్, సాయిరాం పాల్గొన్నారు.

ముగిసిన ముత్యాలమ్మ జాతర


తలుపులమ్మ అవతారంలో అమ్మవారు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం వద్దగల చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద జరుగుతున్న జాతర ఉత్సవాలు గురువారం రాత్రితో ముగిశాయి. జాతర ఉత్సవాల ముగింపు రోజున అమ్మవారు భక్తులకు తలుపులమ్మ అలంకరణలో ముస్తాబు కాగా, అమ్మవారికి అర్చకులు సుప్రభాత సేవ, అర్చనలు, ఛండీపారాయణ నివేదన, కుంకుమ పూజలు చేశారు. అనంతరం భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అభిషేకాలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు. జాతర ముగింపు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా, ఆలయ పరిసరాలు భక్తులకు రద్దీగా మారాయి. జాతర ఉత్సవాలను ఆలయ చైర్మన్ బిర్రం రమాదేవి, ఆలయ ఈవో బీ సూర్య ప్రకాశ్‌రావు, అర్చకులు ఎం.సాంబశివ ప్రసాద శర్మ పర్యవేక్షించారు.

గంటల కొద్ది ట్రాఫిక్‌కు అంతరాయం..

జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాటిత్తారు. కాగా అర్ధరాత్రి సమయంలో భక్తులు ఒకే సారి వాహనాల్లో తిరుగుముఖం పట్టగా, ప్రధాన రహదారిపై దాదాపు గంటన్నరపాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఆలయం వద్ద నుంచి ఇరువైపులా ట్రాఫిక్ జామ్ కారణంగా పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. గంటల కొద్ది వాహనాల రాకపోకలు స్తంబించిపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం, పోలీసుల సమన్వయం, పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం వల్ల గంటల కొద్ది ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినట్లు భక్తులు అవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

భగత్ సింగ్ ఆశయాలు ఆదర్శనీయం


దమ్మపేటలో నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

అశ్వారావుపేట: భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా సీపీఐ నాయకులు అశ్వారావుపేటలోని ఆయన విగ్రహం వద్ద గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం భగత్‌సింగ్ పోరాట పటిమను గుర్తు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం ఏప్రిల్ 14 నుంచి ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు తెలియజేశారు. కార్యక్రమాల్లో ఆయనతోపాటు గన్నిన రామకృష్ణ, సయ్యద్ రఫీ తదితరులున్నారు.

అశ్వారావుపేటరూరల్: ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్), సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో గురువారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని కొత్త కావడిగుండ్ల, కావడిగుండ్ల, కంట్లం, చెన్నాపురం, గోపన్నగూడెం, దిబ్బగూడెం, దురదపాడు, గాడ్రాల, నందిపాడు, కోయ రంగాపురం, కుడుములపాడు, గుంటిమడుగు గిరిజన గ్రామాల్లో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ..యుద్ధోన్మాదం, మత్మోనాధానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ పోటారాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కంగాల భూలక్ష్మి, గొంది లక్ష్మణ్‌రావు, గోవిందరావు, నాయకులు కంగాల కల్లయ్య, కంగాల వెంకటేష్, మడకం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: ములకలపల్లి మండలకేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.యూసఫ్ పాల్గొని మాట్లాడారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి. అంజలి ఘటించారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు నకిరకంటి పుల్లారావు, రాయల శ్రీను. పసుపులేటి వెంకటేశ్వర్లు, శనగపాటి లక్ష్మీపతి, మిర్యాల వెంకన్న, జంగిలి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: దమ్మపేటలోని సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు యార్లగడ్డ భాస్కర్‌రావు.. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఘనంగా నివాళులర్పించి, మాట్లాడారు. జిల్లా కౌన్సిల్‌సభ్యులు తంగెళ్ల మూడి శివకృష్ణ, మండల సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ, జాన్‌బీ, తుపాకుల శాంతి, వెంకట్, నాగార్జున, గాజుబోయిన కృష్ణవేణి పాల్గొన్నారు.

వేలం వాయిదా..

భద్రాచలంఅర్బన్: భద్రాచలం గ్రామ పంచాయతీ ఆవరణలో పార్కింగ్ జోన్లకు సంబంధించి నేడు జరగాల్సిన వేలం వాయిదా వేసినట్లు భద్రాచలం గ్రామ పంచాయతీ ఈఓ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. తిరిగి వేలాన్ని రేపు (25న) ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

రేషన్‌షాపు తనిఖీ

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట రేషన్ దుకాణాన్ని తహసీల్దార్ ఎంఎ రాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ షాపులో స్టాక్, రిజిష్టర్లను పరిశీలించారు. తనిఖీలో రేషన్‌షాపు నిర్వహణ సక్రమంగానే ఉందని తహసీల్దార్ రాజు తెలిపారు.

యువకుల హల్‌చల్

ములకలపల్లి: మద్యం మత్తులో యువకులు హల్‌చల్ చేశారు.. ఆపేందుకు వచ్చినవారిపై దాడి చేశారు. ఈ ఘటన మండలకేంద్రంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ములకలపల్లికి చెందిన కొందరు యువకులు పాల్వంచ మందలపల్లి రహదారిపై ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో రాత్రి వేళ వీరంగం చేశారు. అతిగా మద్యం సేవించిఉన్న వీరంతా, పక్కనే హోటల్ నడుపుతున్న మహిళతో గొడవ పట్టారు. మహిళను ఇష్టారీతిన బూతులు తిడుతుండంతో విషయం తెలుసుకున్న ఆమె కొడుకు అక్కడకు వచ్చారు. యవకులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఆ యువకుడిని దారుణంగా కొట్టారు. హోటల్‌లోని కూల్‌డ్రింక్ సీసాలను నడిరోడ్డుపైనే పగులగొట్టి, సుమారు అర్ధగంట సేపు హల్‌చల్ చేశారు. సమాచారం తెలుసుకుని పోలీసులు ఘటనా ప్రదేశానికి వచ్చే లోగానే అక్కడి నుంచి ఉడాయించారు.

ఆటో–ద్విచక్రవాహనం ఢీ..

అశ్వారావుపేటరూరల్: ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటన గురువారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అశ్వారావుపేట మండలం వినాయకపురం వద్ద జరిగిన జాతర ఉత్సవాలకు వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో గుమ్మడవల్లి చెక్ పోస్టు వద్ద ఆటోను, వేలేరుపాడు వైపు నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మున్వర్‌కు తీవ్ర గాయాలు కాగా, ఇదే గ్రామానికి చెందిన నాగరత్నం అనే మహిళ, రోజా అనే యువతికి స్వల్ప గాయాలయ్యాయి. అలాగే ద్విచక్రవాహనంపై ఉన్న వేలేరుపాడు మండలంలోని వసంతవాడ గ్రామానికి చెందిన మరో ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలు కాగా, వారిని గుమ్మడవల్లి ప్రభుత్వ ఆస్పత్రికు తరలించారు.

గాయత్రి ఆలయంలో చోరీ

మణుగూరుటౌన్: మండలంలోని గుట్టమల్లారం గాయత్రి మాత ఆలయంలో చోరీ జరిగినట్లు ఆలయ పూజారి ప్రదీప్ శాస్త్రి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. హుండీతోపాటు శఠగోపం దొంగిలించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా ఇద్దరు వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు సీఐ ముత్యం రమేష్ తెలిపారు.

ఆర్థిక చేయూత

బూర్గంపాడు: మోరంపల్లిబంజర గ్రామానికి చెందిన బాదం భాస్కర్‌రెడ్డి వైద్యఖర్చుల నిమిత్తం గురువారం మోరంపల్లిబంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ప్రతినిధులు రూ.6 వేల ఆర్థికసాయమందించారు.ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, ట్రస్ట్ ప్రతినిధులు జక్కిరెడ్డి మల్లారెడ్డి, పుట్టి రాజేష్, కైపు రామచంద్రారెడ్డి, సాయిబాబు, బిజ్జం వెంకట్రామిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, హానీఫ్, మస్తాన్‌బాబు పాల్గొన్నారు.

మేనేజ్‌మెంట్ సిస్టంతో మెరుగైన వైద్యం


సమావేశంలో మాట్లాడుతున్న జీఎం దుర్గం రాంచందర్

మణుగూరుటౌన్: సింగరేణి హస్పిటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అవగాహనతో మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఏరియా జీఎం దుర్గం రాంచందర్, కార్పొరేట్ డీజీఎం(ఐటీ)హరిశంకర్‌లు అన్నారు. గురువారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సింగరేణి హస్పిటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై అధికారులకు అవగాహణ కల్పించారు. ఈవిధానం వల్ల ఉద్యోగులు, సివిలియన్స్, కాంట్రాక్టు ఉద్యోగులు ఎంతమంది హస్పిటల్ సేవలను రోజువారిగా వినియోగించుకుటున్నారన్నారు. వారికి ఎలాంటి వైద్యం అందించారు.. ఎంత మంది ఉద్యోగులు ఇన్ పెషెంట్స్, హైయ్యర్ సెంటర్స్‌కి రిఫరల్ చేస్తున్నారు.... ఆన్‌ఫిట్/ఫిట్ అయినవారు క్లినికల్ డీసీజెస్ కోసం మెడిసిన్ తీసుకున్నారా.. లేదా.. వారి మ్యాన్‌వే వారి ఫోన్‌కు పాప్‌ఆప్ మేసేజెస్ అందుతాయా లేదా తదితర అంశాలపై మేనేజ్‌మెంట్ సిస్టమ్ పనిచేస్తుందన్నారు. దీని ద్వారా ఉద్యోగి ఆరోగ్యాన్ని పూర్తిగా పర్యవేక్షించవచ్చని, పీఎంఈ/ఐఎంఈ, ఫిట్/అన్‌ఫిట్ అబ్‌స్కాండెడ్ వివరాలు తెలుస్తాయన్నారు. ఏజీఎం సివిల్ డి.వెంకటేశ్వర్లు, ఏఎస్ఓ వెంకటరమణ, డీజీఎం ఐఈడీ వెంకట్రావ్, డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్, డాక్టర్ శేషగిరిరావు, నాగదీపు, డిప్యూటీ మేనేజర్ ఎన్విరాన్‌మెంట్ అధికారి జే శ్రీనివాస్, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, కేపీయూజీమైన్ సెఫ్టీ అధికారి మదుభాబు, రాజేంద్రప్రసాద్, సినియర్ పర్సనల్ అఫీసర్ అవినాష్ రామేశ్వర్‌రావు, మదర్‌సాహెబ్, ఐటీ ప్రోగ్రామర్ సురేష్‌లు పాల్గొన్నారు.

డీపీఎల్ టోర్నీ విజేత శ్రీనగర్ కాలనీ


బహుమతి అందుకుంటున్న పోలీస్ జట్టు

దుమ్ముగూడెం: ములకపాడు వైద్యశాల ఆవరణలోని క్రీడా మైదానంలో కొర్సా వెంకటేశ్వరరావు ఆర్థికసాయంతో నిర్వహించిన దుమ్ముగూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా శ్రీనగర్ కాలనీ జట్టు నిలిచింది. గురువారం జరిగిన ఫైనల్ పోటీలో బైరాగులపాడు–శ్రీనగర్‌కాలనీ జట్టు తలపడగా శ్రీనగర్ కాలనీ జట్టు విజయం సాధించి మొదటి బహుమతి రూ.30వేలు, ట్రోఫీని అందుకుంది. అలాగే ఫ్రెండ్లీ మ్యాచ్‌లో పంచాయతీ కార్యదర్శుల జట్టుపై పోలీస్ జట్టు విజయం సాధించి బహుమతిని అందుకుంది. విజేతలకు కొర్సా వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మిలు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, టోర్నీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

పినపాక: రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఐ రాజగోపాల్ గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బొమ్మరాజు పల్లి ప్రధాన రహదారి దగ్గర వాహనదారులకు పలు సూచనలు చేశారు. హెల్మెట్, లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చారించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అనుమానస్పద వ్యక్తులు ఎదురుపడితే స్థానిక పోలీస్ స్టేషన్‌కు గాని, 100కు గాని సమాచారం అందించాలన్నారు.

విద్యార్థినులకు పరీక్ష సామగ్రి

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీలోని శివలింగాపురంలో ఉన్న జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థినులకు వాసవి క్లబ్, వాసవి వనితా వైభవ్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష సామగ్రిని, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ కేసీజీఎఫ్ అధ్యక్షుడు చిట్టూరి శేషుకుమార్, మణుగూరు వనితా క్లబ్ అధ్యక్షురాలు చిట్టూరి నాగరత్నమణి, సభ్యులు చిత్తలూరి రమేష్, కడవెండి విశ్వనాథ గుప్తా, బండారు నర్సింహరావు, ఉమ, స్వర్ణ, కృష్ణమూర్తి, స్వరాజ్యం, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నజీర్


నియామకపత్రం అందుకుంటున్న నజీర్‌పాషా

అశ్వాపురం: ముస్లిం మైనార్టీ సంక్షేమ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల పరిధిలోని అమెర్ద కాలనీ గ్రామానికి చెందిన షేక్ నజీర్‌పాషాను నియమించారు. గురువారం సారపాకలో జరిగిన సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, రాష్ట్ర అధ్యక్షుడు యాకూబ్‌పాషా నియామక పత్రాన్ని నజీర్‌పాషాకు అందజేశారు. ఈ సందర్భంగా నజీర్‌పాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు ఇచ్చిన మహమ్మద్‌ఖాన్, యాకూబ్‌పాషా, సయ్యద్‌యాకూబ్‌అలీ, రాష్ట్ర, జిల్లా కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ముస్లీం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మణుగూరురూరల్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రుద్రమ మండల మహిళా సమాఖ్య కార్యాలయ అకౌంటెంట్ కె.హేమలతకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షురాలు సులోచన మాట్లాడుతూ.. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సాధారణ బీమా, ఆరోగ్య బీమ వంటి వీఓఏల సమస్యలను వివరించారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల కార్యదర్శి ఎస్ శ్రీనుగోపాల్, కోశాధికారులు ఎం.రమేష్, అరుణ, పద్మ, నఫీజ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆప్టోమెట్రిస్ట్ డే

చండ్రుగొండ: ప్రపంచ ఆప్టోమెట్రిస్ట్ డేను మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం తిప్పనపల్లిలో నడుస్తోంది. శిబిరాన్ని సందర్శించిన ఎంపీటీసీ లంకా విజయలక్ష్మి ఆప్టోమెట్రిస్ట్ యం.వెంకట సుబ్బలక్ష్మిను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ రఘునాథ్ సాయిబాబు, నీలిమా, సెక్రటరీ లక్ష్మీనారాయణ, కళ్లెం వెంకటేశ్వర్లు, జి.రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మౌనదీక్ష


మణుగూరుటౌన్: గాంధీ విగ్రహం వద్ద దీక్ష చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అశ్వారావుపేట: బీజేపీ అణచివేతలకు నిరసనగా స్థానిక గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం సాయంత్రం 3 నుంచి 5గంటల వరకు మౌన నిరశన దీక్ష నిర్వహించారు. 2024లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారనే కుట్రతోనే మోదీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో ముల్కలపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి, తుమ్మ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరుటౌన్: రాహుల్‌గాంధీపై సూరత్ కోర్టు తీర్పునకు నిరసనగా గురువారం మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్‌కుమార్, కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూరాహుల్ గాంధీకి సూరత్ కోర్టు పరువునష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్షపడేలా చేసి కేంద్ర ప్రభుత్వం క్షణికానందం పొందుతుందన్నారు. నల్లబ్యాడ్జీలతో నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పీర్నాకి నవీన్, బూర్గంపాడు అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు, కొత్తపల్లి సత్యనారాయణ, మహిళా కార్మిక శాఖ అధ్యక్షురాలు వరలక్ష్మి, కూరపాటి సౌజన్య, సీనియర్ నాయకుడు అవుల సర్వేశ్వరరావు, చలపతిరావు, పాషా, మల్లేష్, నాగరాజు, భరత్, మహేష్‌లు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీకి రెండు సంవత్సరాలు జైల్ శిక్ష విధించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం నిరసన తెలిపారు. మండల కేంద్రంలోని మహాత్మాగాంధీజీ విగ్రహం వద్ద ఆ పార్టీ మండలాధ్యక్షుడు వనమా గాంధీ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు మౌన దీక్ష చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దోసపాటి రాంబాబు, చల్లా రమేష్, ఇనపనూరి జమలయ్య, ఇనపనూరి రాంబాబు, కల్లోజి నరసింహారావు , గోళ్ల ముత్తయ్య పాల్గొన్నారు.

ముందస్తు అరెస్ట్..

భద్రాచలం: భద్రాచలం పట్టణ పోలీసులు కాంగ్రెస్ నాయకులను గురువారం అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఖమ్మంలో సీఎం పర్యటనతో పాటుగా, టీఎస్ పీఎస్‌సి కార్యాలయ ముట్టడి కార్యక్రమాలలో ముందస్తుగా వీరిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, బలుసు నాగ సతీష్, చింతిరేల సుధీర్, ఎడారి ప్రదీప్, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

దుమ్ముగూడెం: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు టీఎస్‌పీఎస్సీ ఆఫీస్ ఎదుట తలపెట్టిన ధర్నా కార్యక్రమనికి బయలుదేరిన దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు మాట్లాడారు. అరెస్ట్ అయిన వారిలో కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి సీతారామారావు, జువ్వల వేమనరెడ్డి, పిలక వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, తోటమల్ల సంగీతరావు, జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవాలు ఉన్నారు.